# మనుషులయిల కాలేదు

పొనుగుపాటి రాధ



ఎండ నిప్పులు చెరుగుతున్నది. నేల కాలిన పెనంలా మండిపోతున్నది. సూర్యుడు సామాన్యుడిపై తన ప్రతాపం చూపిస్తున్నాడు.

ఒక చేతిలో క్యాష్‌బ్యాగ్ భద్రంగా పట్టుకొని సత్యమూర్తి సైకిలు తొక్కుతున్నాడు శక్తినంతా కూడదీసుకుని తొక్కుతున్నాడు. చెమటలు కక్కుతూ మరీ తొక్కుతున్నాడు

చెమటతో కళ్ళ అద్దాలు తడిసి రోడ్డు మసకగా కనిపిస్తున్నది. ఎండ అంతకంతకు పేట్రేగి పోతున్నది. వడగాలి మొహాన్ని వెచ్చగా తాకుతున్నది. నాలిక పిడచగటుకు పోతున్నది.

కదలనని పాత సైకిలు మొరాయిస్తున్నది తనలాగే దానికి వయస్సు మళ్ళిందన్న సంగతి జ్ఞాపకం వచ్చి నవ్వుకున్నాడు.

శ్రీరామనవమి పందిరిలో మైకులు హోరెత్తిస్తున్నాయి. ఈదురుగాలికి తడారి మండుతున్న పెదవుల్ని నాలుకతో తడుపుకున్నాడు.

చైత్ర మాసం ఎండలే మనుషుల్నిలా కాల్చుకు తింటే ముందు ముందెలా వుంటుందో అనుకుంటూ పందిరి దగ్గర సైకిలు నిలిపి నెమ్మదిగా పందిరినీడలోకి చేరాడు.

మొహాన కారుతున్న చెమటను ఉత్తరీయంతో తుడుచుకున్నాడు. నవమిపందిరిఅందాలను, అలంకారాలను చూస్తూ కాసేపు తనను తానే మర్చిపోయాడు.

పందిరిలోని వేదికపై సీతారాముల నిలువెత్తు విగ్రహాలు పట్టుబట్టలు చుట్టి కళ్యాణ తిలకం దిద్దారు. రాముని విగ్రహానికి ముస్తాబయిన కొత్త పెళ్ళి కూతురులా వుంది సీతాదేవి ప్రతిమ.

నిత్య కళ్యాణ మూర్తి విగ్రహాన్ని, లక్ష్మణస్వామి, హనుమంతుని విగ్రహాల్ని చూడగానే క్షణకాలం భక్తిపారవశ్యంలో మునిగిపోయాడు.

నవమినాడు ఆ పందిరిలో తన షావుకారు ప్రతిఏటా వైభవంగా సీతారాముల కళ్యాణం జరిపేవారు. క్షణకాలం సత్యమూర్తి మస్తిష్కంలో మెదిలింది ఆ రోజు డబ్బు నీళ్ళలాగా ఖర్చయ్యే వైనం గుర్తుకు వచ్చింది

ముసి ముసి నవ్వులు నవ్వుతున్నట్లు వున్న సీతాదేవి విగ్రహాన్ని చూడగానే తోటకూర కాడలా ఎదిగిన తన కూతురు అలివేలు గుర్తుకు వచ్చింది.

కూతురు పెళ్ళికి రెండు వేలు అప్పివ్వండి నెలనెల జీతంలో మినహాయించుకుందురుకాని అంటే ఏటా అంత ఖర్చుపెట్టి దేవుడిపెళ్ళి జరిపే షావుకారు నవ్విన నవ్వు మనసును మరో మారు ముల్లులా కెలికింది.

ఆ సమయంలో షావుకారు అన్న మాటలు సరిగా గుర్తుకు రాకపోయినా దాని తాత్పర్యం మాత్రం స్ఫురణకు వచ్చింది.

పబ్లిక్ పరీక్షలు రాసిన తన కొడుకు ప్యాసైతే కాలేజీలో చేర్పించడానికి చేతిలో పైసా లేదన్న సంగతి గుర్తుకు వచ్చింది

మందులేక మంచానపడి రోగంతో తీసుకుంటున్న తల్లి గుర్తుకు వచ్చింది.

వెంటనే మరోసారి కోపం వచ్చింది పేదవాడి కోపం పెదవికి చేటన్న సామెత గుర్తుకు వచ్చింది.

ఇంకా చాలా గుర్తుకువచ్చాయి తాను బ్యాంకుకు బయలుదేరిన సంగతి మాత్రం మర్చిపోయాడు.

తేనెటీగల్లా ఆలోచనలు మనసులో రొదచేయటం ప్రారంభించాయి. క్షణకాలం భక్తి చోటు చేసుకున్న స్థానాన్ని జుగుప్స ఆక్రమించింది. భక్తి విరక్తిగా మారిపోయింది.

ఎక్కువసేపు ఆలోచిస్తూ అక్కడ నిలబడలేకపోయాడు. వాహనానికి మళ్ళీ పని కల్పించాడు సత్యమూర్తి.


ఎండలాగా ఆకలికూడా కడుపులో దహించుకుపోతున్నది. ముందు ఇంటికి వెళ్ళి రెండు మెతుకులు నోట్లో వేసుకొని తర్వాత బ్యాంకుకు వెళ్ళవచ్చులెమ్మని ఇంటికి దారి తీసాడు.

ఇంటి ముందు సైకిలు నిలిపి తలుపుతట్టగానే పెద్దకూతురు అలివేలు వచ్చి తలుపు తీసింది.

అలివేలును చూడగానే సత్యమూర్తి కడుపు తరుక్కుపోయింది నా తల్లి పెళ్ళి ఎప్పుడో అనుకున్నాడు

మొన్న చూసి వెళ్ళిన గుంటూరు సంబంధం ఖాయమైతే బాగుండు. కుర్రవాడు లక

> పాతికేళ్ళలో షావుకారు లక్షలతో గారడీచేసి కోటికి పడగెత్తాడు. అంతదాకా ఎందుకు తనతోటి గుమాస్తాలు షావుకారు కన్నుగప్పి సంపాదించిన డబ్బుతో స్వతంత్రంగా చిన్న చిన్న వ్యాపారాలు మొదలుపెట్టి లక్షలార్జించారు కొట్లో పనిచేసిన హమాలీలు వడ్డీలకు తిప్పుతున్నారు




జంగా వున్నాడు. ఒకళ్ళమీద ఆధారపడకుండా తన పొట్ట తాను పోషించుకోగలడు.

దాని అదృష్టం బాగుండి ఆ సంబంధం కుదిరి శుభకార్యం కాస్త పూర్తయిందనిపిస్తే తాను కొంతవరకు గట్టెక్కినట్టే.

అయినా తన పిచ్చి కాని సంబంధం ఖాయమైనా పెళ్ళికి తనదగ్గర డబ్బెక్కడిది? వేయినూట పదహార్లు కట్నానికి వాళ్ళు సిద్ధపడ్డా ఎంత లేదన్నా పెళ్ళికి మరో వేయి ఖర్చుకాక తప్పదు. రెండువేలు పుట్టించాలంటే తనకు సాధ్యమా. సత్యమూర్తి ఆలోచనలకు అంతు లేకుండా పోయింది.

ఆలోచిస్తూనే నెమ్మదిగా సైకిలు తెచ్చి ఇంట్లో పెట్టాడు. పెరట్లోకి వెళ్ళి చేదతో నీళ్ళు తోడుకొని మొహం కడుక్కున్నాడు.

చల్లని నీళ్ళు శరీరాన్ని తాకగానే పోయిన ప్రాణం లేచి వచ్చినట్లయింది. భోజనం అయిందనిపించగానే కాస్త కునుకు తీద్దామని పించింది.

పక్క ఇంట్లో టైము కనుక్కుని రమ్మని కొడుకు రాముని పంపించాడు. టైము పది కొండయింది.

ఫర్వాలేదు బ్యాంకు రెండు గంటల వరకు వుంటుంది కాబట్టి కాస్త నడుము వాల్చ వచ్చును లెమ్మని కుక్కి మంచానికి జారగిల పడ్డాడు

శరీరానికి కాస్త విశ్రాంతి లభించగానే మళ్ళీ మెదడు పని చేయడం మొదలుపెట్టింది.

పాతికేళ్ళుగా తాను షావుకారుని నమ్ముకొని పనిచేస్తూ పాముకొన్న దేవుందన్న భావన మదిలో మెదిలింది.

పాతికేళ్ళలో షావుకారు లక్షలతో గారడీ చేసి కోటికి పడగెత్తాడు. అంతదాకా ఎందుకు తనతోటి గుమస్తాలు షావుకారు కన్నుగప్పి సంపాదించిన డబ్బుతో స్వతంత్రంగా చిన్న చిన్న వ్యాపారాలు మొదలు పెట్టి లక్షలార్జించారు కొట్లో పని చేసిన హమాలీలు వడ్డీలకు డబ్బులు తిప్పుతున్నారు.

చాలీ చాలని జీతంతో కడుపు మాడ్చుకొని విశ్వాసంతో నిజాయతీగా తాను పనిచేసినందు వల్ల జీతం డబ్బులు తప్ప తనకు ముట్టిందేమీ లేదు. రోగిష్టి తల్లి, పెళ్ళికాని కూతురు, చదువు పూర్తి కాని కొడుకు తప్ప మిగిలింది కూడా ఏమీలేదు.

పాతికేళ్ళ ప్రభుభక్తికి పాతిక వందలు విలువకట్టలేకపోయాడు షావుకారు. ఎడతెగని ఆలోచనలు ఇలా సాగుతూవుంటే క్రమేపీ తన చేతకానితనంపట్ల జాలి, మరొకవంక షావుకారు పట్ల క్రోధం మనసును ఆవరించాయి.

ఆ క్షణంలో తను బ్యాంకుకు తీసుకొని వెళుతున్న ఎర్ర క్యాష్ బ్యాగ్ మనసులో మెదిలింది. దానిలోని ఇరవై వేల రూపాయల నోట్లు పురివిప్పి కళ్ళముందు నాట్యం చేశాయి. తలుపు తట్టి ఇంట్లో కాలుబెట్టిన నన్ను జారవిడుచుకోవద్దని ధనలక్ష్మి గుర్తురిమి కోప్పడినట్లు అనిపించింది.

నిజాయితీ కొరగానిదైనప్పుడు దానిని పట్టుకొని వేళ్ళాడడం మూర్ఖత్వం. నీతి, ధర్మం అన్న మాటలు చేతకాని తనానికి మారు పేర్లు. అనిపించింది.

ఒకటి కాదు రెండు కాదు ఇరవై వేలు. అలివేలు పెళ్ళి ఘనంగా చేయవచ్చు.

ఎంత కష్టమొచ్చినా నోరు మెదిపి ఎరగదు చచ్చి ఏ లోకాన వుందో తన భార్య ఆత్మ కూడా సంతోషిస్తుంది- అలివేలు పెళ్ళికాస్తా అయిందనిపిస్తే.

మంచాన పడి వున్న తల్లికి సరైన మందు మాకు ఇప్పించి కన్నతల్లి ఋణం తీర్చుకో వచ్చు.

కొడుకును కాలేజీలో చేర్పించవచ్చు కాస్తో కూస్తో మిగిలితే చిన్న వ్యాపారం పెట్టుకోవచ్చు

ఇరవై వేలతో తన సమస్యలన్నీ ఇట్టే తీరిపోతాయి.

ఒక్కసారి తెగిస్తే ఆ తరువాత జీవితం అంతా హాయిగా గడిచిపోతుంది.

అయినా తెగించాల్సినంత విషయం కూడా ఇందులో ఏముంది. తనకు డబ్బు ఇచ్చినట్లు సాక్ష్యాధారాలేవి వున్నాయి షావుకారు దగ్గర.

రోజూ మాదిరిగానే బ్యాంకులో కట్టిరమ్మని డబ్బిచ్చి పంపాడు తనకు డబ్బిచ్చినట్లు రసీదేమి లేదుకదా!

అసలివ్వలేదని తేలికగా బుకాయించవచ్చు. మహా అయితే ఉద్యోగం కాస్తా వూడుతుంది. అయినా ఇరవై వేలు కష్టపడకుండా తేలికగా చేతిలో పడుతూంటే ఆ బోడి గుమస్తాగిరి పోతేమాత్రం ఏమిటి! దానితోపాటే దరిద్రం కూడా వదులుతుంది.

ఇక పాపం పుణ్యం విషయానికవస్తే తనకూ కలిసివచ్చి లక్షలు కూడితే రాముడికి ఎన్నిసార్లయినా కళ్యాణాలు జరిపించవచ్చు. దానధర్మాలు చేయవచ్చు.

ఈ విధమైన నిర్ణయానికి రాగానే సమస్యకు పరిష్కారం లభించినట్లయింది. భయం ఒక పక్క మనసును పీకుతున్నా గుండెను దిటవు పరుచుకొనే ప్రయత్నమూ ప్రారంభమైంది అన్యమనస్కంగా.

ఆలోచనలనుంచి పూర్తిగా తేరుకోక ముందే కళ్ళను మగత నిద్ర కమ్మేసింది.

తలుపులు ఎవరో దబదబా బాదుతున్నారు రామువెళ్ళి తలుపులు తెరిచాడు.


మాంసం కొట్టు యజమానిలా మోయలేని శరీరంతో ఎదురుగా షావుకారు. బోసినోటి పులి లాంటి షావుకారుకి ఇరువైపులా గుంట నక్కల్లా రెండు బారల టోపీలు.

షావుకారు గుండెలు బాదుకుంటున్నాడు ఎర్ర టోపీలు హుంకరిస్తున్నాయి.

బెదిరిన లేడిపిల్లలా అలివేలు వెంగున లోపలికి పరిగెత్తింది. కావడిపెట్టె తెరిచి క్యాష్ బ్యాగ్ తీసుకొని వచ్చింది

ప్రయాజ్.

—రాగతిపండరి






• సంతోషం •

"కమలా, మా పెళ్ళయి మూడు నెల లయిందా, అప్పట్నుంచీ వినోద్ పిచ్చిగా తాగేస్తున్నాడు... ఎలాగే! అడిగింది జయ ఆదుర్దాగా

"నాకూ అదే ఆశ్చర్యంగా వుందే.... ఎంత సంతోషమైనా ఇన్ని రోజుల పాటు అలా తాగేస్తున్నాడంటే...." అంది కమల

—ఎ. విజయనిర్మల (నాగరి కర్నూలు)



### చెప్పవలెను

వెంకటేశ్వరరావు ఉత్తరం ఇలా ముగించాడు

'అందర్నీ అడిగినట్లు చెప్పవలెను. ఇంక వ్రాయడానికి చోటు లేనందువల్ల సుబ్బారావునీ, సుజాతనీ కూడా అడిగినట్లు చెప్పమని వ్రాయలేక పోతున్నాను. కాబట్టి వాళ్ళని ఏమీ అనుకోవద్దని చెప్పవలెను'

–సి. హెచ్. సత్యనారాయణమూర్తి (నెల్లూరు)

అలివేలు చేతిలోని క్యాష్‌బ్యాగ్‌ను షావుకారు గుంజుకున్నాడు. ఆత్రంగా బ్యాగ్‌జిప్ తీసి డబ్బులు లెక్కచూసుకుంటున్నాడు షావుకారు.

షావుకారు కాళ్ళమీదపడి గుండెలవిసేలా ఏడుస్తున్నది అలివేలు. షావుకారు చీదరించుకొని అలివేలును వెనుకకు నెట్టివేశాడు. అలివేలు క్రిందపడింది.

నోటమాట లేక గుడ్లప్పగించి చూస్తున్న తన చేతికి సంకెళ్ళు వేశాయి ధారల టోపీలు. క్రిందపడ్డ అలివేలు లేవటానికి ప్రయత్నిస్తున్నది.

హంతకుణ్ణి చూసినట్లు రాము తనవైపు భయం భయంగా చూస్తున్నాడు. జాలిచూపులు చూస్తున్నది అలివేలు

ఈ పాపిష్టి డబ్బుతో నీ కూతురికి పెళ్ళి చేస్తే సుఖపడుతుందనుకున్నావా నాన్నా అన్నట్లున్నాయి ఆ చూపులు

ఆ చూపులలో అసహ్యం, ఏహ్యతకొట్టవచ్చినట్లు కనిపిస్తున్నాయి. తన నైతిక పతనాన్ని అపహాస్యం చేస్తున్నట్లు వున్నాయి ఆ చూపులు ఆ చూపులు చూడలేక తలవంచుకున్నాడు సత్యమూర్తి.

సత్యమూర్తి మనసు వికలమయింది. తాను ఎంతో జాగ్రత్తగా కాపాడుకుంటూ వచ్చిన నిజాయితీ, మంచితనం క్షణకాలంలో మంటకలిసిపోయాయి. అవి బూడిదలో పోసిన పన్నీరయ్యాయి.

ఇంక తను నలుగురిలో ఎలా తలెత్తుకుని తిరగగలడు. 'దొంగ కూతురు' అని ముద్రపడ్డ తన కూతురికి ఇక పెళ్ళి ఎలా అవుతుంది. పెళ్ళిమాట అటుంచి దాని బ్రతుకెట్లా తెల్లారుతుంది. తనవాళ్ళకు ఇకముందు జీవనాధారం ఏమిటి? బతుకెట్లా గడుస్తుంది?

జీవన వైకుంఠపాళిలో తానుతిప్పుడు ఎత్తువేసి పెద్దపాము నోట్లోపడ్డాడు. అవును తాను జీవన సమరంలో చిత్తుగా ఓడిపోయాడు.

అలివేలు, రాము బిగ్గరగా ఏడుస్తున్నారు. జరిగినదేమి అర్ధంకాక ముసలితల్లి తన మంచం మీదనుంచిలేచి పడుతూలేస్తూ తన గదిలోకి వస్తున్నది. ఇల్లు శోక సముద్రంలా మారింది.

ఎవరో కొట్టినట్లు మెలుకవవచ్చింది సత్యమూర్తికి. ఎదురుగా అభయముద్రతో ఏడుకొండలవానిపటం దర్శనమిచ్చింది. పక్కగదిలోనుంచి కూతురుగొంతు వినిపిస్తున్నది.

జరిగినదంతా నిజంకాదు కలఅని తెలియగానే గుండెలమీదనుంచి కొండంత బరువు దించినట్లనిపించింది సత్యమూర్తికి.

"రాము ఈ సారికూడా ఫెయిల్ అయ్యాడు మామ్మా" పక్కగదిలోని కూతురుమాటలు స్పష్టంగా వినిపించటంతో సత్యమూర్తి నిద్ర మత్తు పూర్తిగా వదిలిపోయింది.

"మరి నేను ఫెయిల్ అయ్యానా?" సత్యమూర్తి తనను తాను ప్రశ్నించుకున్నాడు.

"లేదు లేదు నేను ఫెయిల్ కాలేదు" తనలోతాను గొణుక్కున్నాడు. ❋







### నూతన యవ్వనం పొందండి



సెక్స్ వ్యాధులను నివారించుటలో ప్రఖ్యాతిగాంచిన సెక్స్ వైద్యులు. జీవితసుఖము లేనివారు. నరముల బలహీనత, ధాతు బలహీనత, సర్వవిధముల శక్తిని వృద్ధి చేయుటకు శక్తివంతులుగా, యవ్వన సంతోషములతో ఆనందమనుభవించండి. అనేక విధములుగా సాధారణ చికిత్స వలన ప్రయోజనము లేక విసుగు చెందినవారు సర్వ విధముల సుఖము పూర్తిగా పొందియున్నారు. మీరు నిరుత్సాహముగా చాలాకాలమునుండి బాధపడుతున్నట్లయితే మాతో సంప్రదించండి దీర్ఘరోగములకు, చర్మ వ్యాధులకు చికిత్స పొందవచ్చును. సెక్స్ బలహీనతలకు జయప్రదముగా చికిత్స చేయునని ప్రసిద్ధి పొందియున్న ప్రధాన వైద్యులు....

## కవిరాజ్. డా॥ డి. హనుమంతరావు LIMS

మహంకాళీ వీధి, సికింద్రాబాద్. (మహంకాళీ పోలీస్ స్టేషన్ వెనుక)

సంప్రదించు సమయం: ఉదయం 8 నుండి 12 వరకు
పగలు 3 నుండి 7 వరకు

సలహాఫీజు రు. 8 లు, మందుల చార్జీలు ప్రత్యేకం.

నోట్ ప్రతినెల, 4-5 తేదీలలో విశాఖపట్నం, హోటల్ ఊటి, డాబాగార్డెన్స్ ఫోన్: 6249[illegible]
ఆదివారం ఉదయం 8 నుండి 12 వరకే